


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 04 ఫిబ్రవరి 2026


## అందోల్ జోగిపేట మున్సిపల్
# కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

**25 నెలల్లో కేవలం అందోల్ జోగిపేట మున్సిపాలిటీకి 250 కోట్ల నిధులు**

**మున్సిపల్ పరిధిలో మరో 320 కోట్ల అభివృద్ధి పనుల కొరకు మంత్రి దామోదర రాజనరసింహ ప్రభుత్వానికి పంపిన ప్రపోసల్స్ కి త్వరలో గ్రీన్ సిగ్నల్**

**రూపురేఖలు మారనున్న అందోల్ జోగిపేట మున్సిపాలిటీ**



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

అందోల్‌జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల అధికారిక జాబితాను ప్రకటించడమైనది. ఈ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా, సుమారు 16,550 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రిజర్వేషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగల అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో అందోల్‌జోగిపేట్ ప్రాంతంలో ఇప్పటికే కొనసాగుతున్న,

మిగతా 2 లో..

## హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం

- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



6 లో..

## అర్ధరాత్రి దడ పుట్టిస్తున్న దొంగలు....



8 లో..

## పట్టర పట్టు హైలెస్సా..
# ఉడుం పట్టు హైలెస్సా..



3 లో..

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు
# వేగవంతం చేయాలి

రాష్ట్ర హౌసింగ్ సెక్రెటరీ మరియు ఎం.డీ వీ.పీ.గౌతమ్



2 లో..

## ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలి :

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం సూర్య మేజర్ న్యూస్....

6 లో..

# కోట్ల విలువైన పార్కు స్థలాల కబ్జా..!

**పంచాయతీ భూములపై ప్రైవేట్ వెంచర్ల కన్ను**

**అధికారుల అలసత్వంపై తీవ్ర ఆరోపణలు**



మిగతా 2 లో..

**కొండాపూర్ మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీకి చెందాల్సిన కోట్ల రూపాయల విలువైన 10 శాతం పార్కు స్థలాలు ప్రైవేట్ వెంచర్ నిర్వాహకుల చేతుల్లో కబ్జాకు గురవుతున్నాయనే ఆరోపణలు నానాటికీ తీవ్రమవుతున్నాయి.గత సంవత్సరం ఆగస్టు నెలలో ఆధారాలతో సహా సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనాలే దీనికి నిదర్శనం.నేషనల్ హైవే పక్కనే అక్రమ ప్రహరీ గోడలు నేషనల్ హైవేను ఆనుకుని ఏర్పాటు చేసిన ఓ ప్రైవేట్ వెంచర్‌లో,గ్రామపంచాయతీకి చెల్లించవలసిన 10 శాతం పార్కు స్థలాన్ని పూర్తిగా కబ్జా చేసి, చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించినట్లు అప్పట్లో వెలుగులోకి వచ్చింది.ఈ అక్రమాలపై వార్తాపత్రికల్లో కథనాలు వెలువడిన అనంతరం,జిల్లా పంచాయతీ అధికారి ( డి ఎల్ పి ఓ ) అనిత, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, గ్రామపంచాయతీ అధికారి రఘువీర్ గౌడ్‌లు క్షేత్రస్థాయిలో పరిశీలన

## అందోల్ జోగిపేట మున్సిపల్
# కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి..)

మంజూరైన మరియు రాబోయే కీలక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకొస్తున్నాము.మంత్రి దామోదర్ రాజనరసింహ గారి కృషితో మంజూరై కొనసాగుతున్న అభివృద్ధి పనులు:జోగిపేట్ నుంచి అజ్జమర్రి వరకు రహదారి అభివృద్ధికి రూ.80 కోట్లు సంగుపేట నుంచి అన్నసాగర్ వరకు డివైడర్ లైట్లతో కూడిన 4 లేన్ రోడ్డు నిర్మాణానికి రూ.20 కోట్లుఅంబెద్కర్ చౌరస్తా నుండి మధ్యరంగం, జాతీయ రహదారి161 వరకు రోడ్డు విస్తరణ.ఎంపీడీఓ కార్యాలయ పరిసరాల్లో ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.20 కోట్లు కొత్త మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మాణానికి రూ.6 కోట్లు 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు (దీనిలో 50 పడకల మాతాశిశు సంరక్షణ ఎం సి హెచ్ విభాగంకు రూ.60 కోట్లు నర్సింగ్ కళాశాల స్థాపనకు రూ.43 కోట్లు

**రూ.2 కోట్లతో వివేకానంద పార్క్ అభివృద్ధి**

**రూ.2 కోట్లతో అందోల్ చెరువు సుందరీకరణ**

రూ.5 కోట్లతో చెరువు ఒడ్డున సాంస్కృతిక (కల్చరల్) భవనం నిర్మాణం.రూ.5.75 కోట్లతో =ణూ కార్యాలయం & నివాస సముదాయం నిర్మాణం.రూ.2 కోట్లతో మున్సిపల్ ప్రవేశద్వారం వద్ద (సంగుపేట అండర్‌పాస్) వెల్‌కమ్ ఆర్చ్ నిర్మాణం.రూ.1.5 కోట్లతో ×జణూ భవనం నిర్మాణంపూర్తి అయిన విద్యా రంగ అభివృద్ధి (సుమారు రూ.6 కోట్లు)పాలిటెక్నిక్ కళాశాల, కేజీబీవీ , గురుకుల పాఠశాలలలో మైనర్ రిపేర్లు బాలికలకు వంటశాలలు, డార్మెటరీలు, వాష్‌రూములు, టాయిలెట్ల పునరుద్ధరణ పూర్తి అయిన పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి:20 వార్డులలో జజ రోడ్ల నిర్మాణంజోగిపేట్ మెయిన్ రోడ్డుకు రెండు వైపులా సీసీ రోడ్ల నిర్మాణం.అదే మార్గంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు.మంత్రి కృషితో త్వరలో ప్రారంభమయ్యే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు:ఇంటి స్థలం లేని వారికోసం జాతీయ రహదారి161 పక్కన 15 ఎకరాలలో అభివృద్ధి చేస్తున్న లేఅవుట్‌లో ఇందిరమ్మ ప్లాట్లు.ఇంటి స్థలం ఉన్న అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అన్ని వార్డుల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ విస్తరణ.కాలుష్యం లేని పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పన వృద్ధాప్య పింఛన్లు అర్హులైన వృద్ధులకు ఆర్థిక భరోసా

***దివ్యాంగుల పింఛన్లు ప్రత్యేక అవసరాలున్న వారికి గౌరవప్రదమైన జీవనం.***

ఈ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల ద్వారా రహదారులు, పరిపాలన, ఆరోగ్యం, విద్య, పట్టణ సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక భద్రత వంటి అన్ని రంగాలు సమగ్రంగా బలోపేతం కానున్నాయి. ప్రజాసమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల విస్తరణ, పారదర్శక పాలనతో పాటు సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పార్టీ అభ్యర్థులు ప్రజలకు భరోసా ఇస్తున్నారు.ప్రజల విశ్వాసం మరియు ఆశీర్వాదాలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరూ ఘన విజయం సాధించి, అందోల్‌జోగిపేట్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని పార్టీ నాయకత్వం ధీమా వ్యక్తం చేసింది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి




**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.ఇందిరమ్మ గృహ లబ్ధిదారులందరూ నిర్దేశిత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ కార్యదర్శి, మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ కార్యదర్శి మరియు మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ మంగళవారం జిల్లాలోని సదాశివపేట, కోహిర్ , జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లోనీ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను కలిసి ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపులు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ దశలను బట్టి వెంటదివెంట బిల్లులు చెల్లిస్తున్నామని, ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిపై హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల క్షేత్రస్థాయి పరిస్థితిని మండలాల వారీగా హౌసింగ్ ఎం.డీకి వివరించారు. జిల్లాకు 12,479 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 8081 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, అందులో 6549 ఇండ్లు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు.లబ్ధిదారులకు నిర్మాణ దశల వారీగా బిల్లులు వెంటవెంటనే మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం అందిస్తూ నిర్మాణ పనులు చేపట్టేలా ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 1930 మంది లబ్ధిదారులకు రూ.21 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీ.పీ.గౌతమ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఇల్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకుని అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరగాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులకు ఎలాంటి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు.జిల్లాలో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి సంతృప్తికరంగా ఉందని, అయితే కొన్ని మండలాల్లో నిర్మాణాలు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రౌండ్ కాని ఇళ్లను వెంటనే గ్రౌండ్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 4,000 ఇండ్లు రూఫ్ లెవెల్‌లో ఉన్నాయని, వాటిని మార్చి 31లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు ఏఈలు, ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయాలన్నారు.మోడల్ హౌస్‌లు పూర్తికాని ప్రాంతాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో హౌసింగ్ ఏఈలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇళ్లను సూపర్ చెక్ చేయాలని, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాల్లో సరైన సలహాలు, సూచనలు ఇస్తూ మోటివేట్ చేయాలని సూచించారు. న్యూ టెక్నాలజీ ద్వారా తక్కువ ఖర్చుతో నిర్మించిన ఇళ్లను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సర్పంచులు, లబ్ధిదారులకు చూపించి అపోహలను తొలగించాలని తెలిపారు. అదేవిధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీలకు సంబంధించిన అన్ని ఎంబిలు రికార్డు చేసి, లబ్ధిదారులకు స్వాధీనం చేయని ఇండ్లన్నింటిని హౌసింగ్ శాఖకు స్వాధీనం చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ ఏజెన్సీలకు ఆదేశించారు. రెండు నెలల్లోగా ఫైనల్ స్టేజీలో ఉన్న అన్ని ఇండ్లు పూర్తిచేసి, లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ జిల్లా పీడీ చలపతిరావు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ డీఈలు, ఈఈలు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



# కోట్ల విలువైన పార్కు స్థలాల కబ్జా..!

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించి నోటీసులు జారీ చేశారు.

పంచాయతీ స్థలమని రాతలు.. చర్యలు మాత్రం శూన్యం! పరిశీలన అనంతరం, ఈ భూమి గ్రామపంచాయతీకి చెందిందని గోడలపై రాతపూర్వకంగా ముద్రించారు గ్రామపంచాయతీ స్థలం అని బోర్డులు కూడా ఏర్పాటు చేశారు వర్షపు నీరు నిల్వగా ఉండటంతో ప్రహరీ గోడలు తొలగించలేము అనే కారణాన్ని చూపిస్తూ అధికారులు అప్పట్లో చర్యలు నిలిపివేశారు.

2025 ఆగస్టులో నోటీసులుడ ఇప్పటివరకు తొలగించని గోడలు 2025 ఆగస్టు నెలలో అధికారికంగా నోటీసులు జారీ చేసినప్పటికీ,

ఇప్పటివరకు ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడలు తొలగించకపోవడం వెనుక అధికారుల అలసత్వమే కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నెలలు సంవత్సరాలు గడుస్తున్నా, గ్రామపంచాయతీకి చెందాల్సిన కోట్ల విలువైన భూములు స్వాధీనం కాకపోవడ వెంచర్ యజమానులు యథేచ్ఛగా పార్కు స్థలాలను తమ అవసరాలకు వాడుకోవడం పట్ల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

మల్కాపూర్ శివారులోనూ అదే పరిస్థితి!

మల్కాపూర్ శివారు ప్రాంతంలోని అనేక వెంచర్లలో 10 శాతం పార్కు స్థలాలు కబ్జాకు గురయ్యాయనే ఆరోపణలు నానాటి నుంచి వినిపిస్తూనే ఉన్నాయి.అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు బలంగా వస్తున్నాయి. జిల్లా కలెక్టర్ స్వయంగా జోక్యం చేసుకుని ప్రభుత్వ / పంచాయతీ పార్కు స్థలాలను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని గ్రామపంచాయతీకి చెందాల్సిన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్కులుగా అభివృద్ధి చేయాలి

# ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



మండల పరిధిలోని ఇసుకపాయల తాండా పంచాయితీ పరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీఓ క్రాంతికుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయాలని, బిల్లులు వెంటవెంట వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, గ్రామకార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ జాకీర్హుస్సేన్. సర్పంచ్ కవిత, టీఏ స్వాతి. ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవీణ్, నాయకులు రవిందర్నాయక్ తదితరులున్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న11 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తులసిరామ్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డిలోని 11వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి తులసిరామ్ ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరిస్తూ ఓటు అడుగుతున్నారు. తాను మాజీ కౌన్సిలర్ గా గత ఐదేళ్లలో వార్డులో చేసిన అభివృద్ధి పనులే తనను గెలిపిస్తాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టేర పట్టు హైలెస్సా..

# ఉడుం పట్టు హైలెస్సా..



## ఆకట్టుకున్న కుస్తీ పోటీలు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



మండల కేంద్రమైన న్యాల్కల్ గ్రామంలో గల హజ్రత్ పీర్ గయాబ్ సాహెబ్ దర్గా జాతర సందర్భంగా మంగళవారం నిర్వహించిన కుస్తీ



పోటీలు హోరా హోరీగా కొనసాగాయి. ప్రజాప్రతినిధులు, నేతలు, దర్గా నిర్వహకుల ఆధ్వర్యంలో ప్రతి యేటా నిర్వహించే ఈ కుస్తీ పోటీలను చూసేందుకు జన జాతరలా జనాలు తరలివచ్చారు. కుస్తీ పోటీల్లో కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలతో పాటు నారాయణఖేడ్ పరిసర గ్రామాలకు చెందిన మల్లయోధులు, మహిళా మల్లయోధులు సైతం పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటారు. ఈ పోటీలను పురస్కరించుకొని నిర్వాహకులు మల్లయోధుల స్థాయిని బట్టి ప్రోత్సాహకాలతో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ హాజరై పోటీల్లో గెలుపొందిన మల్లయోధులకు వెండి కడియంతో పాటు నగదు బహుమతులను అందజేశారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ కు చెందిన కుషాల్ అగ్నిహోత్రి కుస్తీ పోటీల్లో విజయం సాధించి 5 తులాల వెండి కడియంతో పాటు నగదు పురస్కారాన్ని అందించారు. అలాగే కర్ణాటక రాష్ట్రం బాగుల్ కోర్ట్ జిల్లా మొగ్దల్ కు చెందిన విద్య శ్రీ కుస్తీ పోటీల్లో సత్తా చాటింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మల్లయోధులు కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు. న్యాల్కల్ దర్గా జాతర సందర్భంగా కొన్నిదశాబ్దాలుగా ఈ పోటీలు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలను వీక్షించడానికి చిన్నా, పెద్ద భేదం లేకుండా భారీ ఎత్తున జనం తరలివచ్చారు. ఈ సందర్భంగా న్యాల్కల్ గ్రామ సర్పంచ్ జ్యోతిలక్ష్మి ప్రవీణ్ తన వంతుగా రూ. 25 వేల చెక్కును, దివంగత గొల్ల నిషిత జ్ఞాపకార్థకంగా ఆమె భర్త గొల్ల దత్తు తన వంతుగా బహుమతులను అందజేశారు. అలాగే నెలకాలు ఉప సర్పంచ్ సరోజా ఆంజనేయులు ఐదు తులాల వెండి కడియంను అందజేశారు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటలు చోటుచేసుకోకుండా హద్నూర్ ఎస్ఐ సుజిత్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అంతకు ముందు దర్గాలో దర్గాల నిర్వహకులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంపీ సురేష్ షెట్కార్ ప్రత్యేక ప్రార్థనలు చేసి దర్గా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ సీఐ జక్కుల హన్మంత్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి, ఏపీసీఎస్ చైర్మన్ సిద్దిలింగయ్య స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, న్యాల్కల్ ఉప సర్పంచ్ సరోజ ఆంజనేయులు, నాయకులు వెంకటేశం, యూనుస్ ఖాన్, ఇసాంపటేల్, మక్సుద్, గొల్ల నర్సింలు, కాశప్ప, శ్రీనివాస్ రెడ్డి, మఠం శివకుమార్, బొల్లి శ్రీనివాస్,బద్రుస్వామి, జక్కుల సురేష్, సాయి ,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

***మేము సైతం.. పోటీకి అంటూ మహిళా మల్లయోధులు***

కుస్తీ పోటీలు అనగానే కండబలం.. ఉడుంపట్టు.. నైపుణ్యం కలగలపిన ఆట కుస్తీ. ప్రత్యర్థిని మట్టి కరిపించేందుకు తొడగొట్టి సవాల్ చేస్తుంటారు. యువత కేరింతలు.. మావోడే గెలుస్తాడంటే.. మావోడే గెలుస్తాడంటూ పోటా పోటీ. కండలు తిరిగిన పహిల్వాన్ల క్రీడగా పేరొందిన కుస్తీ పోటీల్లో ఇప్పటి వరకు పురుష మల్లయోధులు పాల్గొనడం చూశాం.. ఇప్పుడు మేము సైతం కుస్తీ పోటీలకు అంటూ మహిళా మల్లయోధులు పోటీల్లో పాల్లొనడంతో వారు ఆకర్షణగా లినిచారు. దీంతో అక్కడున్న వారంతా వామ్మో పురుషులే కాదు.. మహిళలు కూడా ఇలాంటి కుస్తీ పోటీల్లో పాల్గొంటున్నారంటూ ఇంకేముంది అంటూ అక్కడకు వచ్చి పోటీలను తిలకించిన వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**



పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు దివంగత ఆర్.బక్కయ్య గుప్త సతీమణి మరణించిన విషయం తెలుసుకున్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం ఇంటికి వెళ్ళి పార్థివ దేహానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. బస్వరాజ్,విజయ్ కుమార్, గోపిరాజ్, వీరేశలింగం, మజిద్, చెంగల్ జైపాల్ తదితరులు ఉన్నారు.

## రైతులకు అవగాహన

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**



వ్యవసాయ రంగంలో రైతులు తక్కువ ఖర్చు అధిక లాభాలతో వ్యవసాయ పంటలు పండించాలని, భూమిలో తేమ వంటి తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని రాయపల్లి (డి) గ్రామంలో స్కాట్ అగ్రి టెక్ ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించడంతో పాటు పంటల దిగుబడి పై వివరించారు. ఈ కార్యక్రమం గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ అగ్రో లిమిటెడ్ వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఎరువులు, పురుగుమందుల సరైన వినియోగంపై రైతులకు సదస్సులో పంటలకు అవసరమైన ఎరువులు, మందులను శాస్త్రీయ పద్ధతుల్లో వినియోగిస్తే దిగుబడులు పెరగడంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించారు. మట్టి పరీక్షల ప్రాముఖ్యత, పంట దశల వారీగా ఉపయోగించాల్సిన మందులు, పంటలకు వచ్చే సాధారణ తెగుళ్లు, వాటి నివారణ మార్గాలపై రైతులకు స్పష్టంగా అవగాహన కల్పించారు. మాజీ సర్పంచ్ నర్సింలు మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ, నిపుణుల సూచనలు పాటిస్తే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని అన్నారు. ఈ అవగాహన సదస్సులు రైతులకు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పెంటప్ప, అయిదాల నర్సింలు, ఎ. శేఖర్ తదితరులు ఉన్నారు. అందుకు ముందు అగ్రి టెక్ ఫర్టిలైజర్స్ సంస్థ రైతుల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఆర్ఎం శ్రీకాంత్, ప్రతినిధులు తెలిపారు.

## సూర్య దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**మునిపల్లి, మేజర్ న్యూస్ :**



తెలుగు నేటి దిన పత్రిక సూర్య క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుద్ర కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారదిగ ఉండి సమస్యలపై నిత్యం వార్త రూపంలో కళలు సహకారం అందిస్తున్న సూర్య దిన పత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకృష్ణయ్య, ఖాదర్, సంగయ్య, సంగయ్య స్వామి, జావేద్, నర్సింలు, శివ కోటిలు ఉన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్త

## కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి రవీందర్ నాయక్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఒక్కసారి అవకాశం ఇవ్వండి తాను గెలిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేసి వార్డును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచుతానని 33వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి రవీందర్ నాయక్ అన్నారు. యువకునిగా రాజకీయాల్లోకి వచ్చిన నేను, యువతరానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేలా పనిచేస్తానని ఆయన అన్నారు. మా నాయకుడు జగ్గారెడ్డి ఆదేశాలతో ఇక్కడ పోటీ చేస్తున్నానని ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. వార్డు అభివృద్ధికై తన దగ్గర ప్రత్యేక ప్రణాళిక ఉందని దాన్ని అమలు చేసి చూపిస్తానని ఆయన అన్నారు.



# వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

## 3 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గా మర్రి అరుణ కుమారి



**అందోల్ మేజర్ న్యూస్:**

వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మూడో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మర్రి అరుణ ప్రదీప్ అన్నారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమాన్ని ముగించుకుని, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న బత్తిని మౌనిక నామినేషన్ ఉపసంహరణ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందోల్జోగిపేట్ మున్సిపల్ ఎన్నికలలో మూడో వార్డు నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థిగా బత్తిని మౌనిక మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఆమె పోటీ నుండి స్వచ్ఛందంగా తప్పుకుంటూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మర్రి అరుణ కుమార్ గారికి పూర్తిస్థాయి మద్దతు ప్రకటించి, ఆయన విజయానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదాశివుడు, కుమార్, అవినాష్, సతీష్, ప్రశాంత్, శివకుమార్, వెంకటేష్, సంతోష్, జోగినాథ్, చాపల మహేష్, ఎల్లప్ప, బన్నీ తదితరులు పాల్గొన్నారు. బత్తిని మౌనిక తనకు మద్దతు తెలిపినందుకు అభ్యర్థిని అరుణ కుమార్ ఆనందం వ్యక్తం చేస్తూ, సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురోత్తమ్ రెడ్డి, పెండ్యాల రాములు గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నిర్లక్ష్యమే ప్రాణాంతకం... కట్ట తెగితే ఇరిగేషన్ శాకె బాధ్యులు...

### ఊరు మునిగే ప్రమాదం ఉన్న నిద్రపోతున్నారా? ఇరిగేషన్ అధికారులపై...ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఫైర్....



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలోని పెద్ద చెరువులో ప్లాట్లు కోల్పోయామని ముంపు బాధితులు మంగళవారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా ముంపు బాధితులు మాట్లాడుతూ... ఏండ్ల కిందట పైసా పైసా కూడబెట్టి ఇంటి స్థలాలు కొనుగోలు చేస్తే అధికారులు చెరువు తూము మూయించేసి బిల్డర్లు ఇచ్చే డబ్బులకు ఆశపడి 2000 కుటుంబాల ముంపు బాధితుల విలువైన భూములను చెరువులో కలిపేశారు. నిత్యం పెద్ద చెరువు ఫుల్ ట్యాంక్ లెవెల్ అయినప్పుడు అలుగుల ద్వారా నీరు ప్రవహించేది. లేదా పెద్ద చెరువు తూము ద్వారా నీరు చెరువు కింది పొలాలకు పారేది. ఇక్కడ అమీన్పూర్ లో పెద్ద చెరువు అలుగులు, తూములు మూసి వేయడంతో పైనుండి వచ్చే నీరంతా చెరువులో చేరడంతో, చెరువులో పై బాగాన ఉన్న ప్లాట్లు మొత్తం మునిగిపోయాయి అంటూ బాధితులు ఎమ్మెల్సీ అంజిరెడ్డికి తెలియజేశారు..ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ... పెద్ద చెరువు కట్ట తెగితే ప్రజల ప్రాణాలకు బాధ్యులు ఎవరు అంటూ ఇరిగేషన్ అధికారులపై మండిపడ్డారు. అమీన్పూర్ పెద్ద చెరువు కట్ట సంరక్షణ ఎవరి బాధ్యత, అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్సీ ఫైర్, పెద్ద చెరువు పై భాగంలో ఉన్న రెండు వేల కుటుంబాల ప్లాట్లు మునిగిపోయాయి అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పైసా పైసా కూడబెట్టి కొనుగోలు చేసిన ప్లాట్లు,ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాడుతా, తూములు, అలుగులు మూసివేయడంతో ప్లాట్లు కోల్పోయామంటూ ఇరిగేషన్ అధికారులపై మండిపడ్డ ముంపు బాధితులు అని తెలిపారు.

# నాణ్యతలేని సీసీ రోడ్ల నిర్మాణం కొద్ది రోజుల్లోనే పగుళ్లు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

ప్రత్యేక అధికారుల పాలనలో మండల పరిధిలోని గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు నాణ్యతలేమితో కొద్ది రోజుల్లోనే పగుళు ఏర్పడుతున్నాయి. చాలా గ్రామాలలో సీసీ రోడ్లు వేసి, ఇరువైపులా మొరం వేయకుండా వదిలేయడంతో వానకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

***ఇసుక లేకుండా డస్ట్‌తోనే రోడ్లా..?***

నిబంధనల ప్రకారంఇసుక, కంకర, సిమెంట్‌ను సరైన నిష్పత్తిలో కలిపి క్రమం తప్పకుండా క్యూరింగ్ చేయాలి అనేక చోట్ల ఇసుక కలపకుండా పూర్తిగా డస్ట్‌తోనే సీసీ రోడ్లు వేయడం వల్ల పగుళ్లు ఏర్పడ్డాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్యూరింగ్ సరిగా నిర్వహించకపోవడమే నాణ్యతలేని రోడ్లకు ప్రధాన కారణమని ప్రజలు అంటున్నారు. రికార్డులు పూర్తిడ రోడ్లు మాత్రం దెబ్బతిన్నాయి పంచాయతీరాజ్ అధికారులు రికార్డులు పూర్తి చేసినప్పటికీ, క్వాలిటీ కంట్రోల్ అధికారుల తనిఖీలు జరిగినప్పటికీ, కొద్దిరోజులకే సీసీ రోడ్లు పగుళ్లు రావడం నాణ్యతలేమికి నిదర్శనంగా మారింది. ఇప్పటికైనా నాణ్యతపై దృష్టి పెట్టాలి నాణ్యతతో కూడిన సీసీ రోడ్లు నిర్మించాలి రోడ్లు వేసిన వెంటనే ఇరువైపులా మొరం వేసి వానదారులకు ఇబ్బంది లేకుండా చూడాలి ప్రజలు అధికారులను కోరుతున్నారు.



## ప్రచారం ఉధృతం చేసిన 35 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నర్సమ్మ ప్రసాద్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డిలో మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది. ప్రధాన పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. 35 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నర్సమ్మ ప్రసాద్ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేర్చే బాద్యత తీసుకుంటానని ఆమె అన్నారు. వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలు ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. వార్డుకు ఎక్కువ నిధులు తెచ్చి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఈ ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా చింత సాయినాథ్ జన్మదిన వేడుకలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ జన్మదిన వేడుకలు సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చింత సాయినాథ్ అందరి ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేయడానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగింది.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### 21 వ వార్డు జనసేన కౌన్సిలర్ అభ్యర్థి సాయి కీర్తన

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**




ఒక్కసారి అవకాశం ఇవ్వండి తాను గెలిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేసి వార్డును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచుతానని 21 వార్డు జనసేన అభ్యర్థి సాయి కీర్తన అన్నారు. మొట్ట మొదటిసారి రాజకీయాల్లోకి వచ్చిన నేను, రాజకీయ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి యువతరానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేలా పనిచేస్తానని ఆమె అన్నారు. మా అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఇక్కడ పోటీ చేస్తున్నానని ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఆమె అన్నారు. వార్డు అభివృద్ధికై తన దగ్గర ప్రత్యేక ప్రణాళిక ఉందని దాన్ని అమలు చేసి చూపిస్తానని ఆమె అన్నారు.

# రాయికోడ్ ఎస్సీ హాస్టల్ విద్యార్థుల విద్యా చారిత్రక యాత్ర వార్డెన్ క్రిష్ణవంశీ



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని ఎస్సీ హాస్టల్ విద్యార్థులను చారిత్రక విద్య వైజ్ఞానిక యాత్రలో బాగంగా ఆదివారం నాడు హైద్రాబాద్ ను సందర్శించడం జరిగింది.ముందుగా సాలరాజంగ్ మ్యూజియం ను దర్శించి , సాలార్ జంగ్ గారు ప్రపంచ వ్యాప్తంగా తాను విహరించినపుడు అరుదుగా లభించే వివిధ కళాఖండాలు సేకరించి నగరానికి తీసుకువచ్చి హైద్రాబాద్ రాజ్య ప్రజలకు చూసే విధంగా ఏర్పాటు చేశారు. నిజాం రాజుల కాలంనాటి దుస్తులు, ఆభరణాలు, చేతికర్రలు, కత్తులు , ఖడ్గాలు , డాలు ,శిరస్థానం, అరుదైన పెయింటింగ్స్, మెకానికల్ గడియారం మొదలుకొని నేటి ఆధునిక గడియారాలు, ప్రపంచ వ్యాప్తంగా గాజుతో చేసిన అరుదైన పాత్రలు, విద్యుత్ లేనికాలంలో నూనెతో వెలిగే గాజు లాంతర్లు, రాభవనలో వెలిగే శాండియర్లు, పాలరాతి తో చేసిన అరుదైన శిల్పాలు, ఏనుగు దంతం తో చేసిన వస్తువులు, మీనియేచర్ పెయింటింగ్స్ తిలకించారు. స్వాతంత్రానికి ముందు నిజాం రాజుల కాలం లోని ప్రభుత్వ అధికార్ల చిత్రాలు, నైజం భారత దేశ నాయకులు , రాజ్యాంగ నిర్మాతలతో సమావేశం అయినపట్టి చిత్రాలు ఆసక్తిగా తిలకించారు. ఆ తర్వాత హైద్రాబాద్ నగరం అంటురోగాలనుడి విముక్తి పొందిన సందర్భంగా నిర్మించిన చారిత్రక కట్టడం అయిన చార్మినార్ దర్శించినారు. ఆ తర్వాత ఆ రోజుల్లో హైద్రాబాద్ కి శాన్ గా నిర్మించబడిన సిటీ హాల్ , ఇప్పుడు మనం పిలుస్తున్న శాసనసభ అసెంబ్లీ భవనం చూపించడం జరిగింది. నిర్మలా బిర్లా సహకారంతో నిర్మించబడిన వెంకటేశ్వర స్వామి గుడి బిర్లా మందిరం దర్శించుకోవడం జరిగింది.అక్కడి నుండి పున్నమి వెన్నెల్లో హైదరాబాద్ వెలుగులు , తెలంగాణ నూతన సెక్రటేరియట్ , డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని చూసి పిల్లలు చాలా ఆనందించారు.హైకోర్టు భవనాన్ని , సిటీ కాలేజ్ ను చూడటం జరిగింది.హైకోర్ట్ భవనానికి ఎదు రుగా రాజ్య ప్రజల ఆరోగ్యం నిమిత్తం నిర్మించబడిన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ చూపించడం జరిగింది.నగరానికి సాగు ,త్రాగు నీటి సౌకర్యార్థం నాడు హుస్సేన్ శావలి గౌరవార్థం నిర్మించబడిన హుస్సేన్ సాగర్ చెరువు గట్టుమీద తిరుగుతూ , నీటి పౌంటైన్స్ , విద్యుత్ వెలుగుల్లో సాగరం మధ్యన కొలువున్న బుద్ధ విగ్రహాని తిలకించారు.చివరగా ఆధునిక హైదరాబాద్ ఆకాశహార్మ్యాలకు నిలయమైన గచ్చిబౌలి , కోకాపేట , పైనాన్సియల్ డిస్ట్రిక్ట్ గుండా ప్రయాణిస్తూ సాఫ్ట్వేర్ కంపెనీస్ ను బస్ లో నుండి చూపించడం జరిగింది. శ్రద్ధాశక్తులతో చదివితే ఆధునిక నగర జీవన సౌకర్యాలను మనం అందుకోగలం అని చెప్పి యాత్రనను ముగించు కోవడం జరిగింది అని రాయికోడ్ ఎస్సీ హాస్టల్ వార్డెన్ క్రిష్ణవంశీ తెలిపారు

# అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహణ




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణం, సంగారెడ్డిలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వేగంగా వ్యాపిస్తున్న ప్రాణాంతక వ్యాధిగా మారిందని తెలిపారు. అయితే కేన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి సరైన వైద్య చికిత్స తీసుకుంటే పూర్తిగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా మహిళలు మరియు యువత ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.ఈ సందర్భంగా వైద్య నిపుణులు మరియు అధ్యాపకులు కేన్సర్ వ్యాధి లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలు మరియు ప్రారంభ దశలో గుర్తింపు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే బ్రెస్ట్ కేన్సర్ మరియు సర్వికల్ కేన్సర్ పై ప్రత్యేక అవగాహన కల్పించి, స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే యువతలో పెరుగుతున్న మౌత్ కేన్సర్, లంగ్ కేన్సర్ వంటి వ్యాధులకు ధూమపానం మరియు పొగాకు వాడకం ప్రధాన కారణమని తెలిపారు.కేన్సర్ వ్యాధి నివారణలో ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామం మరియు మానసిక ఒత్తిడి నియంత్రణ ఎంతో అవసరమని నిపుణులు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు మరియు చికిత్సా సౌకర్యాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. కేన్సర్ వ్యాధి పట్ల సమాజంలో ఉన్న అపోహలు మరియు భయాలను తొలగించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు కేన్సర్ పై అవగాహన పెంపొందించేందుకు పోస్టర్లు మరియు సమాచార పత్రాలు పంపిణీ చేయబడింది. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు మరియు సమాజానికి కేన్సర్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు కేన్సర్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, న్యాయ అవగాహన మరియు సామాజిక సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా కార్యదర్శి బి. సౌజన్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కేన్సర్ వ్యాధిపై సమగ్ర అవగాహన పెంపొందించబడింది.




## సొంతగూటికి చేరిన మాజీ ఉపసర్పంచ్



**పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ షాంబిపూర్ రాజు**

**జిన్నారం మేజర్ న్యూస్:**

మున్సిపల్ ఎన్నికలవేళ నాయకులు సొంతగూటికి చేరుతున్నారు. గడ్డపోతారం మాజీ సర్పంచ్, ఉద్యమకారుడు నార బోయిన సరితా శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ వదిలి గులాబీ పార్టీలో చేరారు.ఈ మేరకు ఎన్నికల ఇంచార్జ్ శంబిపూర్ రాజు సమక్షంలో సరిత శ్రీనివాస్ గులాబీ కండువాలు కప్పుకున్నారు.ఆయన తిరిగి పార్టీలో చేరడం పై నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. కన్నతల్లి లాంటి పార్టీలో చేరడం ఆనందంగా ఉందని నారబోయిన శ్రీనివాస్ చెప్పారు.అభ్యర్థుల విజయానికి సంపూర్ణంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. దీంతో గులాబీ పార్టీలో మరింత ఉత్సాహం నెలకొంది. పలువురు నాయకులు తిరిగి సొంత గూటికి చేరడం పార్టీలో నూతనోత్తేజాన్ని కలిగించింది. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీలలో ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం,గడ్డపోతారం మున్సిపాలిటీలలో రెండో రోజు మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిన్నారం మున్సిపాలిటీలో మొత్తం 74 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, 25 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల సహాయాధికారి మున్సిపల్ కమిషనర్ సిహెచ్.తిరుపతి వెల్లడించారు. గడ్డపోతారంలో.... గడ్డపోతారం మున్సిపాలిటీలో 72 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, 35 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల సహాయాధికారి కమిషనర్ వెంకటరామయ్య స్పష్టం చేశారు. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారం రంగంలోకి దూకారు.

## ఆశీర్వాదించండి.. అభివృద్ధి చేస్తా

**6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బరూర్ రాణెమ్మ దత్తాత్రి**



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

మిలో ఒకరిగా కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా బిఆర్ఎస్ పార్టీ 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బరూర్ రాణెమ్మ దత్తాత్రి వార్డు ప్రజలు ఆశీర్వాదించాలని అన్నారు. మంగళవారం వార్డులో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 16వ వార్డులో నెల కొన్న సమస్యలు మంచి నీరు, అండర్ డ్రైనేజీ, మురికి కాలువలు తదితర అంశాలపై వార్డు ప్రజలతో చర్చించారు. మాజి మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావుల సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. 16వ వార్డుకు సేవ చేసేందుకు ఒక ప్రజలు ఆవకాశం కల్పించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు పెద్దలు ఉన్నారు.



# అందోల్ మున్సిపాలిటీలో అభ్యర్థులు వీరే...



**అందోల్ మేజర్ న్యూస్:**

అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో 20 వార్డులకు బరిలో 63 మంది అభ్యర్థులు ఉన్నారు.

తొమ్మిది మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు...**

1వ వార్డు అరుణ్ కుమార్ 2వ వార్డు కోషికే రాజశేఖర్ 3వ వార్డు మఱ్రి అరుణ కుమారి 4వ వార్డు తిరుమల కల్పన

5వ వార్డు కొత్తగొల్ల మాధవి 6వ వార్డు రాచకొండ జ్యోతి 7వ వార్డు తోట్ల రామకృష్ణ 8వ వార్డు బండల సంతోష్ 9వ వార్డు తుపాకుల మీనా 10వ వార్డు పట్లోళ్ల రేఖ 11వ వార్డు గూడెం కల్పన 12వ వార్డు కోరబోయిన సరస్వతి 13వ వార్డు డాకూరి శివశంకర్ 14వ వార్డు జోగ్యాల చంద్రకళ 15వ వార్డు ఆకుల సత్యనారాయణ 16వ వార్డు పట్లోళ్ల శ్రీనివాస్ 17వ వార్డు నేనావత్ మేఘరాణి 18వ వార్డు బేగరీ శేషిరేఖ 19వ వార్డు అల్లే మంజుల 20వ వార్డు సోమిరెడ్డిగారి కృష్ణారెడ్డి

**బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు...**

1వ వార్డు మన్నే చక్రపాణి 2వ వార్డు జిన్నా విజయ్ కుమార్ 3వ వార్డు పస్తం ప్రవీణ్ 4వ వార్డు మల్కల మాధవి 5వ వార్డు తాలుక విజయలక్ష్మి 6వ వార్డు రొయ్యల నాగరాణి 7వ వార్డు ఎండి. షకీల్ 8వ వార్డు రాచకొండ నాగరత్నం గౌడ్ 9వ వార్డు హనుమంతరావు పట శోభారాణి 10వ వార్డు చౌరిగారి విజయలక్ష్మి 11వ వార్డు బిర్ల లత 12వ వార్డు అల్లే విద్య 13వ వార్డు పట్లూరి శివశేఖర్ 14వ వార్డు పల్లె నాగజ్యోతి 15వ వార్డు మహమ్మద్ ఇమ్రాన్ 16వ వార్డు గాజుల రవి 17వ వార్డు కేతావత్ గణేష్ 18వ వార్డు కట్టెల నాగజ్యోతి 19వ వార్డు గడిండ్ల భారతి 20వ వార్డు నాగభూషణం

***బీజేపీ పార్టీ అభ్యర్థులు....***

3వ వార్డు పులుగు గోపాల్ రావు 4వ వార్డు కూకట్ల సంధ్య

5వ వార్డు కట్ట అంబేశ్వరి 6వ వార్డు కుమ్మరి జ్ఞానేశ్వరి 7వ వార్డు ఎఱ్ర వెంకటేశం 9వ వార్డు మహేస్కర్ పావని

11వ వార్డు కడల మౌనిక 12వ వార్డు గోపాల్ పల్లి సుజాత 13వ వార్డు మ్యాదరి పాపయ్యా 14వ వార్డు రుద్రారం సునీత 15వ వార్డు దమ్మగల్ల శ్రీకాంత్ 16వ వార్డు గాజుల నవీన్ 19వ వార్డు రత్నపురీ రేణుక 20వ వార్డు ప్రభాకర్ గౌడ్

***స్వతంత్రులు.....***

1వ వార్డు పి. దుర్గేష్ 2వ వార్డు ఆంజనేయులు యాదవ్ 3వ వార్డు కే శ్రీనివాస్ 10. వార్డు గాజుల ధనలక్ష్మి 13. ఆకుల విట్టల్ 13. వార్డు ఎం. వెంకటేశం 14. వార్డు స్వప్న 14. వార్డు ఊర్మిళ 14. వార్డు అమృత లు ఉన్నారు.

# హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృధి చేస్తున్నాం

**హుస్నాబాద్ మేజర్ న్యూస్:**

హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ తుమ్మల నాగేశ్వరరావు పార్టీ కి చెందిన 20 మంది అభ్యర్థులను ఫైనల్ చేశారు.హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీ కి చెందిన 20 మంది అభ్యర్థులను గెలిపించాలని హృదయ పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్న.గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి పనులు ఆమోదిస్తూ 20 సీట్లు గెలిపిస్తే మాకు నూతన ఉత్సాహంగా మరింత పని చేయడానికి ఉపయోగ పడుతుంది. విద్య, వైద్యం,ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రత్యేక కార్యాచరణ ద్వారా ముందుకు వెళ్ళాం. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, 250 పడకల ఆసుపత్రి,ఇండస్ట్రియల్ కారీడార్ ఏర్పాటు చేస్తున్నాం.పట్టణంలో ఫోర్ లైన్ రోడ్డు చేస్తున్నాం.కరీంనగర్ నుండి ఫోర్ లైన్ రోడ్డు చేస్తున్నాం.ఎల్లమ్మ చెరువు ద్వారా కాలువల అభివృద్ధికి 2.70 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేస్తున్నాం.కొత్త చెరువు లో 8.5 కోట్ల రూపాయల తో మత్తడి కాలువల అభివృద్ధి చేస్తున్నాం.పల్లె చెరువు అభివృద్ధి చేస్తున్న.ఆర్టీఏ కార్యాలయం టెండర్ పూర్తైంది.స్విమ్మింగ్ పూల్ శంకుస్థాపన చేసుకోవాల్సింది. ఎన్నికల కోడ్ వల్ల ఆగిపోయింది.2 కోట్ల రూపాయల తో మోడల్ స్కూల్ పక్కన చిల్డ్రన్ గేమ్స్ పార్క్ అభివృద్ధి చేస్తున్నాం .దేవతల బావి దగ్గర, వెజిటేబుల్ మార్కెట్ దగ్గర షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తున్న.అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం.భైరవ స్వామి గుడి,ట్రెక్కింగ్,మహా సముద్రం గండి ద్వారా టూరిజం అభివృద్ధి చేస్తున్నాం.హైదరాబాద్ లో ఎలాంటి షాపింగ్ కాంప్లెస్ లు ఉన్నాయో హుస్నాబాద్ లో కూడా ఏర్పాటు చేస్తాం.హుస్నాబాద్ కి ఒక విద్య సంస్థ వస్తె బాగుంటుంది అని కోరుకున్నారు.ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ వచ్చింది.35 ఎకరాల్లో ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నాం. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి సెట్విన్ ద్వారా శిక్షణ ఇస్తున్నాం.హుస్నాబాద్ పట్టణంలో ఆటలకు సంబంధించిన విగ్రహాలు ,యోగా తదితర వాటిని ఏర్పాటు చేశాం.మొన్న భారీ వర్షాలతో పట్టణంలో నీళ్లు వచ్చాయి.8 కోట్ల రూపాయలతో మార్కెట్ యార్డు నీటిని తరలించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశాం.భవిష్యత్ లో పట్టణంలో ముంపు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నాం.మా అభ్యర్థులను సర్వే చేసి ప్రకటించుకున్నాం.ఎవరు అసంతృప్తి తో లేరు.నామినేషన్ వేసినవారు కూడా విత్ డ్రా చేసుకున్నారు.మీరు 10 ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.మేము పట్టణంలోనే 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం.వాళ్ళు ఇల్లు కట్టుకుంటున్నారు.నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశాం.సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం .200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అంది స్తున్నాం.హుస్నాబాద్ అక్కన్న పేట రామవరం రోడ్ల అభివృధి జరుగుతుంది.కోహెడ లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నాం. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.మా నాయకత్వం అంతా కలిసి హుస్నాబాద్‌లో ఉన్న 20 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి.ఎక్కడికి వెళ్ళినా హుస్నాబాద్ అంటే గౌరవం పెంచేలా చేస్తున్నాం .హుస్నాబాద్ మున్సిపాలిటీ గెలిపిం చండి.పట్టణానికి రింగ్ రోడ్డు,ఎల్లమ్మ చెరువు నుండి డ్రింకింగ్ వాటర్ చుట్టూ ఉన్న 10 ఊర్ల అభివృద్ధి ప్రణాళిక.వెజిటేబుల్ మార్కెట్,ఫిషరీస్ మార్కెట్ అభివృద్ధి చేస్తున్నాం.కోతుల వల్ల రైతులకు ఇబ్బందులు వస్తున్నాయి.కోతులు లేకుం డా చర్యలు తీసుకుంటాం.గతంలో బలవంతంగా ఈ ప్రాంతాన్ని తీసుకుపోయి సిద్దిపేట జిల్లాలో కలిపారు.హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం.20 స్థానాల్లో గెలిపించండి మరింత ఉత్సాహంగా పని చస్తానని చెప్పారు.

***హుస్నాబాద్ మున్సిపాలిటీ లో వార్డుల వారిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు .....***

1 వ వార్డు చెన్నమనేని అనూష /విద్యాసాగర్,2 వ వార్డు బూరుగులత /కిస్ట స్వామి,3 వ వార్డు కొండా రజిత/ సత్యనారాయణ,4 వ వార్డు పిల్లి తిరుపతి,5 వ వార్డు బొలిశెట్టి రాజు,6 వ వార్డు బుక్య సంపత్ నాయక్,7 వ వార్డు చితారి పద్మా /రవీందర్,8 వ వార్డు కేశవేణి సరిత /సాంబరాజు,9 వ వార్డు సావుల రాజయ్య,10 వ వార్డు సావుల మంజుల / రామకృష్ణ,11 వ వార్డు పుదారి వర ప్రసాద్ ,12 వ వార్డు కేశవేణి రమేష్,13 వ వార్డు పచ్చిమట్ల శ్రీకాంత్,14 వ వార్డు దండి లక్ష్మీ/ కొమురయ్య,15 వ వార్డు ఆకుల రజిత /వెంకట్,16 వ వార్డు వైద్యం కిరణ్ కుమార్,17 వ వార్డు కేదం లింగమూర్తి,18 వ వార్డు అయిలేని అనితా /శ్రీనివాస్ రెడ్డి, 19 వ వార్డు బత్తుల స్వరూప /రవీందర్ ,20 వ వార్డు గోపగాని శోభన్ బాబు కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు.



## దమ్ము వెంకటేష్ అదృశ్యం.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలం, గ్రామం వట్పల్లి, దమ్ము వెంకటేష్ తండ్రి హనుమంతరావు, వయసు 31 సంవత్సరాలు, తేదీ 31బి 0 1 బి20 26 నుండి కనబడుటలేదు. ఉదయం నిద్ర లేచి, ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ,తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ! ఆచూకీ లభించలేదు. వెంకటేష్ తండ్రి హనుమంతరావు ఫిర్యాదు మేరకు ,వట్పల్లి ఎస్సై లవ కుమార్ కేసు నమోదు చేసినట్టు తెలిపినారు. ఆచూకీ లభిస్తే వట్పల్లి పిఎస్ ,సెల్ నెంబర్ 87 1 2 6 5 6 7 55, జోగిపేట సిఐ సెల్ నెంబర్ 8 7 1 2 6 5 6 7 2 3 ఫోన్ నంబర్లకు, ఫోను చేసి,తెలుపగలరని ఎస్ఐ లవకుమార్ కుమార్ తెలియజేసినారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలి

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**



- ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇంటర్ విద్యాధికారులకు సూచించారు. మంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్



ప్రాక్టికల్స్ను పరిశీలించారు. ల్యాబ్ రూముల్ని, ల్యాబ్ మెటీరియల్ పరిశీలించి, ప్రాక్టికల్స్ ఏ విధంగా జరుగుతున్నాయి అని విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థుల రికార్డులను,సీసీ కెమెరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఇంటర్ విద్యార్థులు ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా చేసుకొని, ఆర్ట్స్ గ్రూప్ విద్యార్థులు స్పెషల్ క్లాసులు అటెండ్ కావాలన్నారు. ఈ నెల 10 వ తేదీ వరకు జరగనున్న ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా జరగాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యాధికారి మాధవి, చీప్ సూపర్డెంట్ నవీన్, కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చిన్నగనాపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి :

**- గ్రామంలో ఎవరైనా ఆడపిల్ల పుడితే 5116 రూపాయలు**

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**



మెదక్ జిల్లా కొల్చారంస్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న చిన్న ఘనాపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి కొల్చారం మండలంలోని చిన్నగనా పూర్ గ్రామంలోసర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామంలో ఎవరైనా ఆడపిల్ల పుడితే మీ ఇంటి మహాలక్ష్మి కి మా ఇంటి చిరుకానుకగా 5116 రూపాయలు సొంత డబ్బులు ఇస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారము గ్రామంలోని చాకలి జ్యోతి శ్రీనివాస్ దంపతులకు ఆడపిల్ల పుట్టినందుకు మంగళవారం గ్రామస్తుల సమక్షంలో జ్యోతి శ్రీనివాస్ దంపతులకు 5116 నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం

## - మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం వొడితల సతీష్ కుమార్ అన్నారు.వారు మాట్లాడుతూ..హుస్నాబాద్ పట్టణాన్ని తన్నీరు హరీష్ రావు,కల్వకుంట్ల తారక రామారావు సహకారంతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి భవనాలు పార్కులు రోడ్లు డ్రైనేజీలు పట్టణంలోని సుందరీకరణలు వివిధ రకాల అభివృద్ధి మీ కండ్ల ముందు ఉంది ఇకముందు కూడా అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు జాబితా విడుదల: 1 వ వార్డ్ కూతాటి స్వప్న విజయ భాస్కర్ 2వ వార్డు గూళ్ళ అరుణ జ్యోతి గూళ్ళ రాజు 3వ వార్డు చిదురాల అశ్విని శ్రీనివాస్ 4 వ వార్డ్ బూర వెంకటేష్ గౌడ్ 5 వ వార్డ్ పేరుక భాగ్యరెడ్డి, 6 వ వార్డ్ భూక్య లక్ష్మణ్ నాయక్ 7 వ వార్డ్ పెరుమాండ్ల రజని శ్రీనివాస్ గౌడ్ 8 వ వార్డ్ నమలికొండ లత రాజు, 9 వ వార్డు గడిపే సంపత్ 10 వ వార్డ్ కొంకట నళిని దేవి-డాక్టర్ రవి 11 వ వార్డ్దుదరి సంపత్ కుమార్ గౌడ్ 12వ వార్డ్ గోనెల మధుకర్, 13 వ వార్డ్ బొల్లి శ్రీనివాస్, 14 వ వార్డ్ బోజు రమాదేవి రవీందర్, 15 వ వార్డ్ చిత్తారి మంజుల శ్రీనివాస్, 16 వ వార్డ్ కామిరెడ్డి క్రాంతి రెడ్డి, 17 వ వార్డ్ గాదేపాక రవీందర్, 18 వ వార్డ్ వాలా సుప్రజా-నవీన్ రావు, 19వ వార్డు బండి పుష్ప- మల్లయ్య, 20 వ వార్డ్ మేకల వికాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను తమ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

# హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల బిజెపి జెండా ఎగరడం ఖాయం



భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ పట్టణ 20 వార్డులకు బీజేపీ అభ్యర్థుల పేర్లను ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ నేతలుకూరపాటి విజయకుమార్,కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,గుర్రాల లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ..కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పరచాలని దృడ నిశ్చయంతో ఉన్నందున భారతీయ జనతా పార్టీ 20 వార్డుల లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.హుస్నాబాద్ పట్టణంలో ఎన్నడూ లేనివిధంగా భారతీయ జనతా పార్టీకి ప్రజలలో ఆదరణ లభిస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధుల కేటాయింపు వల్లనే మున్సిపాలిటీ లు అభివృద్ధి చెందుతున్న విషయం ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు.హుస్నాబాద్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.బిజెపి హుస్నాబాద్ మున్సిపల్ అభ్యర్థులుగా ప్రకటిస్తున్నాము.1వ వార్డు తోట స్వరూప, 2వ వార్డు టొడిగ శారద, 3వ వార్డుల రెడ్డి తిరుమల, 4వ వార్డు తగరం లక్ష్మణ్, 5వ వార్డు బొల్లి శెట్టి సురేష్,6వ వార్డు లకావత్ శారద, 7వ వార్డు గౌరవేణి మనమ్మ, 8వ వార్డు వేల్పుల కళా, 9వ వార్డు బత్తుల శంకర్ బాబు, 10వ వార్డు సుద్దాల సరిత, 11వ వార్డు తోట సమ్మయ్య, 12వ వార్డు మల్లం ప్రశాంత్, 13వ వార్డు ఎర్రవెల్లి ప్రశాంత్, 14 వ వార్డు కాదాసు దీపిక, 15వ వార్డు కృష్ణవేణి, 16వ వార్డు ఐలేని శ్రీనివాసరెడ్డి, 17వ వార్డు రాయకుంట చందు, 18 వార్డు అల్లందుల ప్రవంతి, 19 వ వార్డు బత్తుల రమాదేవి, 20వ వార్డు వరియోగుల మురళీధర స్వామి, అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

## - జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి

చేర్యాల/మేజర్ న్యూస్. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం చేర్యాల పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మిత్రపక్ష సిపిఎం నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మున్సిపల్ ఎన్నికల్లో చేర్యాల ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. తన నీలిమ ఆస్పత్రిలో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను చేర్యాల ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు చదివినయోగం చేసుకోవాలని సూచించారు. వార్డులలో ఎలాంటి సమస్యలు ఉన్న తన నియోజకవర్గ నిధులతో పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తే వార్డు ప్రజల సమస్యలు తీర్చే బాధ్యత తనదని అన్నారు. నేడు జరిగే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షించారు. అనంతరం మిత్రపక్షమైన సిపిఎం పార్టీ కెటాయించిన మూడో వార్డు అభ్యర్థి కోసం సిపిఎం నాయకులతో కలిసి మూడో వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రేబర్తిలో ఉచిత వైద్య శిబిరం



మద్దూర్/మేజర్ న్యూస్.మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ ఆవరణలో మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేయడం సంతోషకరమన్నారు. ఏ ఉచిత వైద్య శిబిరాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో 120 మందికి షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించినట్లు వైద్యులు తెలిపారు. ఈ పరీక్షలలో ఆపరేషన్ అవసరం ఉన్న వాళ్ళు 30 మందిని రిఫర్ చేసి మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఆపరేషన్ చేయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఓంకార్, జాహ్నవి, ప్రవళిక, మార్కెటింగ్ ఇంచార్జ్ వెంకటాద్రి, సురేష్ సునీల్ పాల్గొన్నారు.

# ఉల్లెంగేల మహేష్ కుటుంబీకులను పరామర్శించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



దుబ్బాక మేజర్ న్యూస్. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన భూంపల్లి గ్రామ వాస్తవ్యులు ఉల్లెంగేల మహేష్ కుటుంబీకులను ఎమ్మెల్యే ఎస్సి ఎస్టీ చైర్మన్ వెంకటయ్యలు పరామర్శించారు.అనంతరం వారు అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,చైర్మన్ వెంకటయ్య తో పాటు భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం అక్బరు పేట-భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి భూంపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దోమకొండ నర్సింలు నాయకులు బోయ శ్రీనివాస్ పిఎసిఎస్ చైర్మన్ కైలాసం మాజీ జడ్పిటిసి రవీందర్ రెడ్డి కిషన్ రెడ్డి ఉడిది రాజు పుణ్యమైన కృష్ణ హరి పర్శరాములు తదితరులుఉన్నారు.

# రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్షలకు దూల్మిట్ట విద్యార్థిని ఎంపిక




మద్దూర్/దూల్మిట్ట మేజర్ న్యూస్. జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్షలలో 87 మార్కులు సాధించి జిల్లా స్థాయి ప్రభుత్వ జడ్పీ విభాగంలో దూల్మిట్ట పాఠశాలకు చెందిన విద్యార్థిని బి వర్షిని మూడవ ర్యాంకు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికైన విద్యార్థిని వర్షిని నీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి ప్రతిభ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. దీనికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీనితోపాటు ఈ ప్రతిభా పరీక్ష పోటీలలో పాఠశాల నుండి పి హారిక జిల్లా స్థాయి నాలుగవ ర్యాంకు, టి రమ్య జిల్లా స్థాయి ఏడవ ర్యాంకు సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇలాంటి పోటీ పరీక్షల్లో రాణించి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

# అర్ధరాత్రి దడ పుట్టిస్తున్న దొంగలు....

## రాత్రివేళ దొంగల బెడద... ప్రజల్లో భయం...
## తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తున్న దొంగలు...
## సీసీ కెమెరాల్లో దొంగల నమూనాలు స్పష్టంగా దర్శనమిస్తున్న చర్యలు మాత్రం శూన్యం...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని పటేల్ కూడా బిఎస్సార్ కాలనీ లో అర్ధరాత్రి దడ పుట్టిస్తున్న దొంగలు, రాత్రివేళ దొంగల బెడద,తో కాలనీ వాసుల్లో ఆందోళన, తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తున్న దోపిడి గాళ్లు, వరుస దొంగతనాలతో ప్రజల్లో దడ,నిద్రలేని రాత్రులు గడుపుతున్నా కాలనీ వాసులు. తాళాలు పగలగొట్టి ఇళ్లల్లోకి చేరి విలువైన వస్తువులను అపహరించిన గాని, సీసీ కెమెరాల్లో ముఖాలు, కదలికలు కనిపిస్తున్న గుర్తింపు ప్రక్రియ ముందుకు సాగడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వరస దొంగతనాలపై పోలీసుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం,దొంగల పై చర్యలు లేకపోవడంతో భయం మరింత పెరుగుతుందని నివాసితుల ఆవేదన,కాలనీ ప్రజలు మాట్లాడుతూ... నిత్యం పెట్రోలింగ్ భద్రత పెంచాలని పోలీస్ శాఖను కోరుతున్నాం అని తెలిపారు. చీకటి పడగానే దొంగల బెడద తో బిక్కుబిక్కుమంటు బ్రతుకుతున్నాం అని తెలిపారు.మొన్న బీహెచ్ ఈఎల్, నిన్న బి ఎస్ ఆర్, రేపు ఎక్కడో అంటూ భయంతో బ్రతుకుతున్నాం అని అన్నారు. ఇప్పటికైనా రాత్రి పూట కాలనీలల్లో పోలీసులు నిఘ పెట్టాలి అని వేడుకున్నారు.

# పార్టీ గెలుపే లక్ష్యం... కాంగ్రెస్ అభ్యర్థులకు అధికారిక బీఫామ్ లు అందజేత...





**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

పటాన్ చేరు నియోజకవర్గంలో రెండవ దశ పోలింగ్ సందర్భంగా ఐదు మున్సిపాలిటీల బరిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు మంగళవారం బి ఫామ్ లు అందజేసిన పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థులు అందరూ ఏకతాటిపై నిలబడి పార్టీ గెలుపు కోసం పని చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు.కష్టపడి పని చేస్తే విజయం తప్పదు అంటూ ఆయన అన్నారు. ప్రజల్లోకి వెళ్లి ప్రజల సమస్యలను గుర్తించి వారి సమస్యలు గెలవగానే తీర్చుతానని తెలియజేయాలని అన్నారు. పార్టీ కార్యకర్తల కష్టాన్ని గుర్తించి వారితో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఐదు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మున్సిపాలిటీల కాంగ్రెస్ అభ్యర్థులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నుతన సర్పంచులకు ఘనంగా సన్మానించిన ఆర్టీసీ బృందం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

రాయికోడ్ మండలంలో ని ఇందూర్ మామిడిపల్లి గ్రామాల రెండో విడత నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా విజయం సాధించిన సర్పంచ్ గా ఎన్నికైన



ఇందూర్ గ్రామ సర్పంచ్ మునిపల్లి మొగులయ్య కు మరియు మామిడిపల్లి గ్రామ సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్ గారికి మర్యాద పూర్వకంగా కలిసి సోమవారం నాడు పంచాయతీ కార్యాలయం లో అభినందించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి మరియు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపి శాలువా పూలమాలలతో సన్మానించి స్వీట్ తినిపించారు.ఈయొక్క హన్మయ్య, క్రిష్ణ కాంత్, ప్రసాద్, రవీందర్, శీను, భూమయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్‌కు షాక్ బీజేపీలో భారీ చేరికలు!

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు గట్టు మీది శ్రీనివాస్ సుమారు 50 మంది కార్యకర్తలతో కలిసి భారతీయ జనతా పార్టీలో అధికారికంగా చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి సాహితీ రాముకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, ఆయనకు ఘన విజయం సాధించేలా కార్యకర్తలతో కలిసి కృషి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.ఈ చేరిక కార్యక్రమంలో బీజేపీ నాయకులు, స్థానిక కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# రోడ్డు పక్కనే అరటిపండ్ల వేస్టేజీ డంపింగ్

## వెయ్యి రూపాయల జరిమానా విధింపు



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలో చిరు వ్యాపారస్తులు నిబంధనలు ఉల్లంఘిస్తూ పర్యావరణంతో పాటు ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం అరటి పండ్ల వేస్టేజీని ఓ ట్రాలీ బొలెరో వాహనం లో తీసుకొచ్చి నిబంధనలకు విరుద్ధంగా పారవేయడంపై ఫిర్యాదులు అందుకున్న సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ సదరు వ్యక్తులకు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు వెయ్యి రూపాయల జరిమానా విధించారు. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్ల పక్కన ఏదేచ్ఛగా వేయడంపై శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వచ్ఛతకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న వ్యక్తులను ఉపేక్షించేది లేదని మండిపడ్డారు. మరోసారి ఇది పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ స్వచ్ఛతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఐడీఏలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం డివిజన్ పరిధిలోని ఐడిఏ లో గత వారం రోజులుగా డ్రైనేజీ పొంగిపరులుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు చేపట్టకపోవడంతో డ్రైనేజీ పెను భూతంలా మారుతోందన్నారు. డ్రైనేజీ పారుతుండడంతో పరిసరాలు అస్తవ్యస్తంగా తయారై అనారోగ్యానికి దారి తీసే విధంగా ఉన్నాయని వాపోతున్నారు. పరిస్థితిపై సానిటేషన్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. కాగా మురుగునీటి నిర్వహణకు సంబంధించిన వాహనపు కంప్రెసర్ మరమ్మత్తులకు గురైందని సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ వివరణ ఇచ్చారు. నాలుగైదు రోజుల్లో సమస్య పరిష్కారానికి తగు విధంగా చర్యలు తీసుకుంటామని స్థానికులకు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మర్కూక్ మండల కేంద్రంలో కలెక్టర్ అకస్మిక పర్యటన



మర్కూక్ మేజర్ న్యూస్: మండలంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి మంగళవారం ఆకస్మికంగా పర్యటించి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవి)తో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)ను పరిశీలించారు. కేజీబీవీలో మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అన్నం, క్యారెట్ కూర, పప్పు, సాంబారు నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల హాజరు ప్రకారం సరుకులు అందుతున్నాయా అని ఆరా తీశారు. కొలతల ప్రకారం సరుకులు వంటకు వినియోగించకపోవడంపై ఎస్ఓపై ఆగ్రహం వ్యక్తం చేసి, స్టాక్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. హాజరు ప్రకారం వంట చేయకపోవడం, రిజిస్టర్ రాయకపోవడంపై చర్యలు తీసుకోవాలని డీఈఓను ఫోన్ ద్వారా ఆదేశించారు. రోజువారీ మెనూ పాటిస్తూ రుచికరంగా వండాలని, విద్యార్థులకు కూర్చున్న చోటకే ఆహారం వడ్డించాలని సూచించారు. అనంతరం మర్కూక్ పీహెచ్సీని సందర్శించి శుభ్రత, మందుల నిల్వలు, పంపిణీ విధానం, రోగుల రిజిస్ట్రేషన్ పుస్తకాలను పరిశీలించారు. రోగులకు సమయానికి తగిన మందులు అందించాలని, సిబ్బంది సమయపాలనతో విధులు నిర్వహించాలని, రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో సర్పంచులను పక్కనపెట్టడం సరికాదు

- అధికారులు ప్రోటోకాల్ పాటించాలి.
- ఫిబ్రవరి 5 నుంచి కేసీఆర్ క్రికెట్ కప్
- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి

మార్కుక్ మేజర్ న్యూస్: మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటించాల్సిందేనని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజలతో ఎన్నికైన సర్పంచులను పక్కనబెట్టి కాంగ్రెస్ నాయకులు, అధికారులే కార్యక్రమాలు నిర్వహించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. గ్రామాల్లో ప్రథమ పౌరులైన సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడం అనుచితమని ఆయన పేర్కొన్నారు. ప్రోటోకాల్ అంశంపై బీఆర్ఎస్ తరఫున మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ఆధ్వర్యంలో బుధవారం మర్కుక్ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి లిలికేసీఆర్ జన్మదినోత్సవం (ఫిబ్రవరి 17)ను పురస్కరించుకొని, మార్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ను ఫిబ్రవరి 5 నుంచి ప్రారంభిస్తున్నట్లు కరుణాకర్ రెడ్డి ప్రకటించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామీణ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రికెట్ పోటీలు ప్రతి మ్యాచ్ 10 ఓవర్లకు జరగనుండగా, 3 ఓవర్ల పవర్ ప్లే ప్రత్యేక అంపైర్ నిర్ణయమే తుది నిర్ణయంగా అమలు చేయనుండగా, థ్రో బౌలింగ్‌కు అనుమతి లేదు. అన్ని జట్లు తప్పనిసరిగా డ్రెస్ కోడ్తో పాటు తమ స్వంత కిట్‌ను తీసుకురావాల్సి ఉంటుంది. టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లకు ఎంట్రీ ఫీజు రూ.1500గా నిర్ణయించారు. ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ -- రూ.500 నగదు బహుమతి అందజేయనున్నారు. ఈ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన జట్లకు ఫస్ట్ ప్రైజ్: రూ.50,000 సెకండ్ ప్రైజ్: రూ.25,000 మ్యాన్ ఆఫ్ ది సిరీస్: రూ.5,000 బెస్ట్ బ్యాట్స్‌మన్: రూ.2,500 బెస్ట్ బౌలర్: రూ.2,500 నగదు బహుమతులు అందజేయనున్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణకు మర్కుక్ మండల బీఆర్ఎస్ పార్టీ స్పాన్సర్‌గా కేసీఆర్ పేరుతో నిర్వహిస్తున్న ఈ కప్ ద్వారా యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తూ, ఆరోగ్యం, క్రమశిక్షణ, ఐక్యత వంటి విలువలను పెంపొందించడమే లక్ష్యమని మండలంలోని యువత పార్టీలకు అతీతంగా క్రీడా ప్రతిభ ఉన్న ప్రతి యువకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జట్లు వివరాల కోసం కె. శ్రీకాంత్ (9502950393)ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య, గ్రామ సర్పంచి బుల్లె రాణి మల్లేశం, ఉపసర్పంచి సాయిని మహేష్, మాజీ సర్పంచ్ భాస్కర్, వార్డు సభ్యుడు రవి, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య,మండల పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్,బీఆర్ఎస్ నాయకులు సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పాండు, బాబు, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.




# అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ



మర్కుక్ మేజర్ న్యూస్: మండల కేంద్రమైన మర్కుక్ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.8 లక్షలతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ మర్కుక్ సర్పంచ్ బుల్లె రాణి మల్లేశం ,ఉపసర్పంచ్ సాయిని మహేష్ ,స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,వార్డులు సభ్యులు వార్డు సభ్యులు బబ్బూరి సతీష్ గౌడ్, రేఖా రవి,దివ్య శేఖర్,తీగుళ్ళ కనకయ్య, నాయకులు నాగరాజు ,రవి,రాజు,కనకయ్య ,ప్రశాంత్ రెడ్డి ,బి .శ్రీనివాస్, నరేష్,,బాబు,కరుణాకర్,సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్,తదితరులున్నారు.

# నేటి నుండి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు



మేజర్ న్యూస్, నంగునూరు: నంగునూరు లో తోకల కొండపై వెలసిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కళ్యాణకర్త శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఈ నెల 6 వరకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మెన్ కోల రమేశ్ గౌడ్ తెలిపారు. నేడు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, ప్రత్యేక పూజలు, 5 న గురువారం శకటోత్సవం (బండ్లు తిరుగుట), స్వామి వారి కి అర్చన,6 న సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాత్రి రాళ్ళ జనగామ వారిచే ఒగ్గు కళాకారుల బృందంచే ఒగ్గు కథ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవముగా జరుగును .భక్తులందరు ఉత్సవాలను తిలకించి ప్రసాదములను స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# వరి పొలాలను సందర్శించిన ఏఈఓ శ్రీధర్ రెడ్డి



కోహెడ మేజర్ న్యూస్: కోహెడ మండల కేంద్రంలోని రైతుల వరి పొలాలను ఏఈఓ శ్రీధర్ రెడ్డి సందర్శించారు. ప్రస్తుత యాసంగికి సంబందించి వరి నాట్లు అన్ని పూర్తి అయ్యాయి. చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వలన వరిలో జింక్ లోపం ఎక్కువగా గమనించారు. వరి నాట్లు వేసిన 20 నుంచి 40 రోజుల వరకు జింక్ లోపం కనిపిస్తుంది. మొక్కలు గిడసబారి ఆకులు సాధారణ పరిమాణం కంటే సులువుగా పెళుసుగా ఉండి వంచగానే శబ్దం చేస్తూ విరిగిపోతాయి. ముదురు ఆకుల చివరి భాగంలో ఈనెల ఇరువైపులా ఇటుక రంగు మచ్చలు ఏర్పడతాయి. అవి ఆకు అంతా వ్యాపించి ఆకులు లేత ఎరుపు రంగులోకి మారుతాయి. జింక్ లోపం వల్ల మొక్కల్లో జరిగే జీవ,రసాయన చర్యలకు అంతరాయం ఏర్పడి మొక్క ఎదుగుదలకు ఆటంకం ఏర్పడుతుంది. కావున దీని మోతాదు తగ్గినప్పుడు మొక్క ఎదుగుదల సక్రమంగా లేక మొక్కల సంఖ్య తక్కువగా ఉంటుంది. జింక్ లోపం సవరించకపోతే పిలకలు తగ్గి పంటకాలం పెరిగే ఆస్కారం ఉంటుంది. అలాగే నత్రజని ఎరువులు వేసినా పైరు పచ్చబడదు. కావున రైతులు వరిలో జింక్ లోపం గమనించిన వెంటనే చిలేటెడ్ జింక్ 2గ్రా./లీటర్ నీటికి కలిపి వారం పదిరోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి. వరిలో కాండంతొలిచె పురుగు నివారణకు నాట్లు వేసిన 15-30 రోజుల తర్వాత ఎకరాకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి (8 కేజీ) లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4% జి.ఆర్ (4కేజీ) గుళికలను వేయాలి. చిరుపొట్ట దశలో కాండం తొలిచే పురుగు ఆశిస్తే, క్లోరాంట్రానిలిప్రోల్ (60 ఎమ్మెల్/ఎకరా) లేదా క్లోరిపైరిఫాస్ (2 ఎమ్మెల్/లీటర్ నీటికి) చొప్పున కలిపి పిచికారీ చేయాలి. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాకేష్,రైతులు నరాల శ్రీకాంత్,రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడిగా ఎల్లెందుల శ్రీనివాస్  నియామకం



దుబ్బాక మేజర్ న్యూస్. దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడిగా దుబ్బాక తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎల్లెందుల శ్రీనివాస్ ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన అనుభవం ప్రజల్లో మంచి పేరు ఉన్న వ్యక్తిగా శ్రీనివాస్ మున్సిపల్ అధ్యక్ష బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దుబ్బాక మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలంగా నిలబెట్టడంలో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన మున్సిపల్ అధ్యక్షుడు ఎల్లెందుల శ్రీనివాస్ తనపై విశ్వాసం ఉంచిన పార్టీ అధిష్టానానికి జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కార్యకర్తలతో కలిసి దుబ్బాక మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని సమీక్ష సమావేశం



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్. గ్రామాలలో ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని ఏపీ డి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం దూల్మిట్ట మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులతో ఉపాధి పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ డి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో కనీసం 50 మంది కూలీలకు పని కల్పించాలన్నారు. హరిత హరిత నర్సరీలలో మొక్కల పెంపకం కోసం బ్యాగులను మట్టితో నింపి త్వరలో విత్తనాలు నాటాల అన్నారు. ఉపాధి పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వీర రాజు, ఏపీవో స్రవంతి, పంచాయతీ కార్యదర్శులు సిద్దేశ్వర్, మహేందర్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి,సుచరిత, స్వప్న, టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



మేజర్ న్యూస్ కొండపాక : స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లోనూ తోడుంటామని నిరూపించారు. స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన స్వరూప భర్త వీరేశం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని 2007-08 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు తమ వంతు సహాయంగా ఆమెకు ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్ లోను అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. స్నేహితులను దుద్దెడ గ్రామస్తులు అభినందించారు. సహాయం అందజేసిన వారిలో మాజీద్, కరుణాకర్, జైపాల్ పటేల్, నాగరాజ్, బాబు, కుమార్, కార్తీక్, దొడ్ల శీను తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఐ ఓ సి కార్యాలయంలో అవగాహన సదస్సు

### – మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్



దుబ్బాక మేజర్ న్యూస్. దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థులకు దుబ్బాకపురపాలక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళి ఎన్నికల వ్యయ నిర్వహణ వంటి అంశాలపై రేపు అనగా తేదీ నేడు బుధవారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు పట్టణ శివారులోని ఐఓసీ కార్యాలయంలో ఎన్నికల వ్యయ పరిశీలకుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ అవగాహన సదస్సు కార్యక్రమానికి ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

## మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ప్రారంభించిన తహసిల్దార్





మద్దూర్/మేజర్ న్యూస్. మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలకు మద్దూర్ తహసిల్దార్ ఏజి రహీం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లానికి ఎంతో దోహదపడతాయని క్రీడల ద్వారా స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వరదరాజులు, మండల పరిషత్ సూపరిండెంట్ వేణుగోపాల్, ఏపీవో మంజుల,ఎంపీవో వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, మద్దూర్ గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం, రేబర్తి సర్పంచ్ నీరటి శ్రీనివాస్, వంగపల్లి సర్పంచ్ కొమిరే రామస్వామి, మర్మాముల సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ, లద్నూర్ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు, వల్లంపట్ల సర్పంచ్ కర్నే సునీత, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి, మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ దామెర ప్రేమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు కిరణ్ కుమార్, భాస్కర్, అశోక్, రాచమల్ల అశోక్, కిరణ్ కుమార్ గౌడ్, వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మేజర్ న్యూస్, కొండపాక : సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నరసింహులు మృతి చెందారు. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దుద్దెడ నుండి గజ్వేల్ కు వెళ్తున్న ఆయన ద్విచక్ర వాహనాన్ని ప్రజ్ఞాపూర్ లోని ప్రజ్ఞ గార్డెన్స్ సమీపంలో లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గతంలో వార్డు సభ్యులుగా పనిచేసిన నర్సింలు ఆకస్మిక మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ముజఫర్ కు కరాటేలో బ్లాక్ బెల్ట్ ప్రధానం



మేజర్ న్యూస్, కొండపాక : ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ గ్రేడింగ్ టెస్ట్ లో దుద్దెడ గ్రామానికి చెందిన మహమ్మద్ ముజఫర్ కు బ్లాక్ బెల్ట్ ప్రధానం చేసినట్టు ఇన్స్ట్రక్టర్, ఫిఫ్త్ డాన్ బ్లాక్ బెల్ట్ తిరుపతి నర్సింలు పేర్కొన్నారు. హైదరాబాదులో నిర్వహించిన గ్రేడింగ్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముజఫర్ కు గ్రాండ్ మాస్టర్ ఎస్ .శ్రీనివాస్ చేతుల మీదుగా ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ బ్లాక్ బెల్ట్ ప్రధానం చేసినట్లు నర్సింలు స్పష్టం చేశారు. ఈ మేరకు ముజఫర్ను పలువురు అభినందించారు.

## ప్రచారానికి ముందస్తు అనుమతి తప్పనిసరి

### – పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏదైనా ర్యాలీ లేదా బహిరంగ సభ నిర్వహించాలంటే సంబంధిత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలనీ పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ మంగళ వారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రచారానికి ఉపయోగించే వాహనాలకు అనుమతి కొరకు సంబంధిత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కి దరఖాస్తు సమర్పించి, తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని అన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా ర్యాలీలు లేదా సమావేశాలు నిర్వహించినట్లయితే, అట్టి వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ చర్యలు ఎన్నికల ప్రక్రియ యొక్క పవిత్రతను కాపాడటానికి మరియు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడటానికి ఉద్దేశించబడినవన్నారు. పోటీ చేయు అభ్యర్థులు మరియు వారి మద్దతుదారులు ఎన్నికల నియమాలను మరియు చట్టాలను గౌరవించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని సూచించారు.